క్లుప్తంగా

జహీరాబాద్ తహసీల్దార్‌గా దశరథ్



జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ తహసీల్దార్‌గా దశరథ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఉన్న తహసీల్దార్ రవీందర్ కలెక్టరేట్‌కు బదిలీ అయ్యారు. దశరథ్ గతంలో ఇక్కడ డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహించారు. అనంతరం ఆయనను రేషన్ డీలర్ సంఘం నాయకులు కలిసి సన్మానించారు.

వైభవంగా రాములోరి పల్లకీసేవ



పల్లకీ సేవలో కార్పొరేటర్, భక్తులు

పటాన్‌చెరు టౌన్: శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా శనివారం రెండో రోజు డివిజన్ పరిధిలోని శ్రీకోదండ సీతారామస్వామి దేవస్థానంలో కార్పొరేటర్ కుమార్‌యాదవ్ అధ్యక్షతన ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు నరసింహచారి, శ్రీనివాస్ మాట్లాడుతూ.. శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు, హోమం, ధ్వజారోహణ తదితర పూజలు నిర్వహించామన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ ప్రారంభించారు.

ఘనంగా స్నాతకోత్సవం



సర్టిఫికెట్ అందజేస్తున్న చైర్మన్ లక్ష్మారెడ్డి

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని పస్తాపూర్ ఆర్ఎల్ఆర్ స్కూల్‌లో శనివారం స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూకేజీ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందజేశారు. సంప్రదాయ కాన్వకేషన్ గౌన్లు, క్యాప్‌లతో విద్యార్థులు వేదికపైకి వచ్చి సర్టిఫికెట్లను అందుకున్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి హాజరైన ఆర్ఎల్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పొత్సహించడానికి ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జి.కవిత, ప్రాథమిక పాఠశాల ఇన్‌చార్జి శ్రీదేవి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

రాయికోడ్ ఆత్మకమిటీ చైర్మన్ కచూర్‌రావు



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కచూర్‌రావు తదితరులు

వట్‌పల్లి(అందోల్): గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని రాయికోడ్ ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్‌రావు అన్నారు. శనివారం వట్‌పల్లిలో ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదన్నారు. మంత్రి దామోదర సహకారంతో అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు సాగుతున్నట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకట్‌పాటిల్, శ్రీకాంత్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ దిగంబర్‌రావు, మాజీ సర్పంచ్ సంగారెడ్డి, బసంత్‌రావు, నర్సింహాగౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు కుత్బొద్దీన్, వెంకట్‌గౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల ర్యాలీ

కల్హేర్(నారాయణఖేడ్): నిజాంపేట్ మండలం ఖానాపూర్(బి)లో శనివారం కాంగ్రెస్‌శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. జైబాబు– జై భీమ్– జై సంవిధాన్ నినాదంతో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్‌గౌడ్, నాయకులు రాధాకృష్ణ, లింగారెడ్డి, గంగారాం, బలరాం పాల్గొన్నారు.

నేడు బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

నారాయణఖేడ్: పట్టణంలో ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆపార్టీ ఖేడ్ పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఉ. 8:30 గంటలకు స్థానిక పొట్టిశ్రీరాములు చౌక్ వద్ద పార్టీ జెండావిష్కరణ నిర్వహించనున్నట్లు వివరించారు. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

రారండోయ్ వేడుక చూద్దాం

- నేడు శ్రీరామ నవమి
- ఉత్సవాలకు ఆలయాలు ముస్తాబు

పుల్‌కల్(అందోల్): శ్రీరామ నవమి ఉత్సవాలకు రామాలయాలను ముస్తాబు చేస్తున్నారు. మండల పరిధిలో ముదిమాణిక్యంలో నాలుగు వందల ఏళ్ల నాటి రామాలయం, పెద్దారెడ్డిపేట గ్రామంలో ఇటీవల ఆయోధ్య రామాలయాన్ని స్ఫూర్తిగా తీసుకొని నూతన ఆలయాన్ని నిర్మించుకున్నారు. రామాలయాలు లేని గ్రామాల్లో హనుమాన్ దేవాలయాల్లో సీతారాముల కల్యాణం జరపడానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఆలయ చరిత్ర

ముదిమాణిక్యంలో వెలిసిన రామాలయంలో మూలవిరాట్‌గా శ్రీరాముడి విగ్రహం దర్శనమిస్తుంది. చౌటకూర్ మండలంలో అంగడిపేట ఆశ్రమ నిర్వాహకుల ఆధీనంలో ఈ ఆలయం ఉంది. సుమారు నాలుగు వందల ఏళ్ల క్రితం అంగడిపేటలో పాండురంగడి ఆశ్రమంలో రాముడి విగ్రహం ప్రతిష్ఠించాలని కర్ణాటక నుంచి రాముడి విగ్రహం తీసుకొస్తుండగా మార్గమధ్యలో ముదిమాణిక్యంలో విడిది చేయగా దేవాదేవుడు అక్కడే ప్రతిష్ఠించాలని కలలో ఆదేశించడంతో విగ్రహాన్ని అంగడిపేట ఆశ్రమంలో కాకుండా ముదిమాణిక్యంలోనే ప్రతిష్ఠించారు. దీంతో గ్రామస్తులు అప్పట్లోనే ఈ ఆలయానికి భూమిని మాన్యాలుగా సమర్పించారు. అప్పటి నుంచి ఆశ్రమ నిర్వాహకులే రామాలయానికి కంకై ర్యాలు నిర్వహిస్తున్నారు. నవమి నాడు శ్రీరాముని కల్యాణం, సాయంత్రం గ్రామంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలతో సేవ ఊరేగింపు నిర్వహిస్తారు. స్వామి కల్యాణోత్సవ కార్యక్రమానికి వచ్చే భక్తులకు బియ్యం వ్యాపారి వీరేశం అన్నవితరణ కార్యక్రమం నిర్వహిస్తారు.

న్యాల్‌కల్‌లో..

న్యాల్‌కల్(జహీరాబాద్): మండలంలోని హుస్సేన్ నగర్, కాకిజన్‌వాడ, న్యాల్‌కల్, హద్నూర్, మామిడ్గి, హుస్సెల్లి తదితర గ్రామాల్లోని ఆలయాలు శ్రీరామనవమి ఉత్సవాలకు ముస్తాబయ్యాయి. ఆలయాలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



రామలింగేశ్వర ఆలయం



శ్రీరాముని మూలవిరాట్

శోభాయాత్రకు భారీ బందోబస్తు

సంగారెడ్డి క్రైమ్: శ్రీరామనవమి శోభాయాత్రకు భారీ బందోబస్తుకు ఏర్పాట్లు చేసినట్లు డీఎస్పీ సత్తయ్యగౌడ్ తెలిపారు. శోభాయాత్ర సాఫీగా సాగేందుకు పట్టణ పోలీస్‌స్టేషన్‌లోని కంట్రోల్ రూంలో ప్రత్యేక సిబ్బందిని అదనంగా నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆదివారం శ్రీరామనవమి వేడుకలు పట్టణంలోని పాత బస్టాండ్ ఆవరణలోని హనుమాన్ విగ్రహం నుంచి బైపాస్‌లోని హనుమాన్ దేవాలయం వరకు శోభాయాత్ర నిర్వహించనున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందు జాగ్రత్తతో అదనపు బలగాలతో పాటు ముగ్గురు సీఐలు , 9 మంది ఎస్సైలు, 50 మంది కానిస్టేబుళ్లను విధుల్లో భాగంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ

మతసామరస్యానికి ప్రతీక ఈద్‌మిలాప్

టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలారెడ్డి

సదాశివపేట(సంగారెడ్డి): ఈద్ మిలాప్ మత సామరస్యానికి ప్రతీక అని టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలారెడ్డి అన్నారు. జమాతే ఇస్లామీ హింద్ శాఖ ఆధ్వర్యంలో ఎస్ఏ గార్డెన్‌లో ఈద్ మిలాప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జమాతే ఇస్లామీ హింద్ సంస్థ దేశవ్యాప్తంగా అన్ని మతాలకు చెందిన వ్యక్తుల మధ్య సోదర భావాన్ని, మత సామరస్యాన్ని పెంచేలా కృషి చేస్తుందన్నారు. మతాలు కులాలు వేరైనా తమంతా ఒక్కటే అన్నారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రాంరెడ్డి, జమాతే ఇస్లామీ అధ్యక్షుడు అక్బర్‌హుస్సెన్, ఈద్గా కమిటీ సజువుద్దీన్, కాంగ్రెస్ బీఆర్ఎస్ నాయకులు చింతాసాయినాథ్, సత్యనారాయణ, పట్నం సుభాష్, మహేశ్, పాస్టర్ గిరిప్రసాద్, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న నిర్మలారెడ్డి

చాప్టర్ 2, 3లను తొలగించొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న రాంచందర్

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచందర్

జహీరాబాద్ టౌన్: భూసేకరణలోని చాప్టర్ 2, 3లను తొలగించొద్దని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి.రాంచందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని శ్రామిక్‌భవనంలో శనివారం పలు గ్రామాల భూబాధితులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిమ్జ్‌కోసం ప్రభుత్వం రైతుల నుంచి బలవంతంగా భూములను తీసుకుంటుందన్నారు. భూసేకరణ చట్టాన్ని కూడా అమలు చేయడం లేదని ఆరోపించారు. 2013 చట్టంలోని 2,3 చాప్టర్‌లను తొలగించడంతో రైతులకు అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు. భూసేకరణలో న్యాయమైన పరిహారం, పునరావాసం పారదర్శకతను నిర్ధారించడానికి 2,3 చాప్టర్‌లు చాలా ముఖ్యమన్నారు. జారీ చేసిన నోటిఫికేషన్‌లను రద్దు చేయాలన్నారు. లేని పక్షంలో రైతులతో కలిసి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో హుసెల్లి,గుంజెట్టి, హద్నూర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఖేడ్‌కు మంత్రిపదవి కేటాయించండి

నారాయణఖేడ్: ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని వివిధ సంఘాల నాయకులు కోరారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో జాతీయ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి విగ్రం రాజన్‌గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అంజాగౌడ్, నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా సమన్వయకర్త నరేందర్, కాంగ్రెస్ ఎస్సీసెల్ ఖేడ్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణ, వివిధ సంఘాల బాధ్యులు రవీందర్, రాజు తదితరులు పాల్గొని మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఈ ప్రాంతం కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉండి ఎక్కువ పర్యాయాలు కాంగ్రెస్ వారే గెలిచారని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో మంత్రి పదవి ఇంతవరకు నోచుకోని నియోజకవర్గం ఇదొక్కటేనన్నారు. రాష్ట్రంలోనే మారుమూలలో కర్ణాటక, మహారాష్ట్రల సరిహద్దుల్లో ఉండి అన్ని రంగాల్లో వెనుకబడి వలసలకు పేరుగాంచిందని తెలిపారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డికి మంత్రి పదవి ఇచ్చి ప్రాంతాభివృద్ధికి కృషి చేయాలన్నారు.



సంఘీభావం ప్రకటిస్తున్న నాయకులు

బీఆర్ఎస్‌లో పలువురు చేరిక

జహీరాబాద్ టౌన్: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన నాయకులు తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు, డీసీఎంఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా చైర్మన్ ఎం.శివకుమార్‌లతో కలిసి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ సీడీసీ చైర్మన్ ఉమాకాంత్, భూమయ్య, సంతోష్ పాటిల్, విజేందర్‌రెడ్డి, సుభాష్‌రావు తదితరులకు హరీశ్‌రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



హరీశ్‌రావు సమక్షంలో నాయకులు

పేదలకు అండగా సీఎంఆర్‌ఎఫ్

ఎమ్మెల్యే చింతాప్రభాకర్

సంగారెడ్డి: పేదలకు అండగా సీఎంఆర్‌ఎఫ్ ఉందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. శనివారం సంగారెడ్డి పట్టణం, మండలం, కంది, కొండాపూర్ మండలాల లబ్ధిదారులకు రూ.30.60 లక్షల విలువ గల 110 చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. మధ్యవర్తులను నమ్మకుండా నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చి సీఎంఆర్‌ఎఫ్ పత్రాలు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ విజేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి నర్సింలు, పాల్గొన్నారు.



సంగారెడ్డి: చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నారాయణఖేడ్: ఖేడ్ మండలం నమ్లిమెట్ గ్రామానికి చెందిన సుమలత అనారోగ్యంతో బాధపడుతూ ఓప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆస్పత్రి ఖర్చుల కోసం సీఎంసహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ.28,500 మంజూరయ్యాయి. సంబంధించిన చెక్కును శనివారం స్థానిక మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఖేడ్‌లో అందజేశారు.

సన్నబియ్యం పంపిణీ



బియ్యం పంపిణీ చేస్తున్న నాయకులు

మునిపల్లి(అందోల్): ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయడం సంతోషమని మాజీ ఎంపీటీసీ గోప్లారం బుర్కల పాండు అన్నారు. శనివారం మండలంలోని పెద్దగోపులారం గ్రామంలో రేషన్‌కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో లబ్ధిదారులు, నాయకులు ఉన్నారు.

కల్హేర్‌లో..

కల్హేర్(నారాయణఖేడ్): సిర్గాపూర్, ఖాజాపూర్, చిన్న ముబారక్‌పూర్‌లో రేషన్‌షాపుల్లో శనివారం సన్నబియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు హన్మండ్లు, మధు పాల్గొన్నారు.

వక్ఫ్ ఆమోదంతో సంబరాలు

జహీరాబాద్ టౌన్: పార్లమెంట్ ఉభయ సభలలో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పొందడంతో మండలంలోని సత్వార్ గ్రామంలో భూసాధన సమితి సంఘం ఆధ్వర్యంలో ప్రజలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి ప్రధాన కూడలి వద్ద క్షీరాభిషేకం చేశారు. ఈ బిల్లు వల్ల ఎంతో మంది పేద రైతులకు ప్రయోజనం కల్గుతుందని అభిప్రాయపడ్డారు. గ్రామంలోని పేద రైతుల భూములకు విముక్తి లభిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



సంబరాలు చేసుకుంటున్న ప్రజలు

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి



టీఎన్జీఓ రాష్ట్ర బాధ్యులతో మఠం శివానందస్వామి

కంగ్టి(నారాయణఖేడ్): మున్సిపల్ శాఖలో వార్డు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని టీఎన్జీఓల కేంద్ర కార్యాలయంలో శనివారం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్‌కు కంగ్టి మండలం నాగన్‌పల్లికి చెందిన మఠం శివానంద్‌స్వామి విన్నవించారు. ఇప్పటివరకు డీఎస్సీ అభ్యర్థుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా, టీఎస్‌పీఎస్సీ పరీక్షల్లో పేపర్ లీకేజీ వ్యవహారంలో నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వంపై పోరాటం సాగించారు. మున్సిపల్ వార్డు సహ ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోసం పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే, టీఎన్జీఓ సంఘంలో సభ్యత్వం తీసుకొన్నట్లు చెప్పారు.

వరంగల్ సభను విజయవంతం చేద్దాం

రామచంద్రాపురం (పటాన్‌చెరు): ఏప్రిల్ 27న వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ సిల్వర్ జూబ్లీసభను విజయవంతం చేయాలని నియోజకవర్గ బీఆర్ఎస్ కోఆర్డినేటర్ వి.ఆదర్శ్‌రెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం రామచంద్రాపురం పట్టణంలో ఆయన నివాసంలో నియోజకవర్గ ముఖ్యనేతల సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. వరంగల్ సభకు ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున జనసమీకరణ చేసి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, జిన్నారం మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కొలన్ బాల్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, వెంకటేశ్ గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన పదవిని చేపట్టిన ఆదర్శ్‌రెడ్డిను ఘనంగా సన్మానించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆదర్శ్‌రెడ్డి

సునీతా లక్ష్మారెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



కేక్‌కట్ చేస్తున్న సునీతారెడ్డి, నాయకులు

జిన్నారం (పటాన్‌చెరు): ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని సునీతారెడ్డి నివాసంలో జరిగిన వేడుకల్లో జిన్నారం మండల బీఆర్ఎస్ నాయకుడు మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ గజమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, మాజీ జెడ్పీటీసీ బాల్‌రెడ్డి, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డిలు సునీతాలక్ష్మారెడ్డిని కలిసి శుభాకాంక్షలు చెప్పారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన సునీతారెడ్డి ప్రజాసేవలో కొనసాగా లని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల మున్సిపల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు జగ్జీవన్ రామ్



పటాన్‌చెరు: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, కార్పొరేటర్ మెట్టుకుమార్



పటాన్‌చెరు టౌన్: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి, నాయకులు



రామచంద్రాపురం(పటాన్‌చెరు): నివాళులర్పిస్తున్న భెల్ ఈడీ కేబి.రాజా తదితరులు

దార్శనికుడు, స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లాలోని ఆయా గ్రామాల్లో ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. కేంద్ర మంత్రిగా షెడ్యూలు కులాలు,బడుగు వర్గాల అభివృద్ధికి కృషి చేశాడని కొనియాడారు. నేటి యువతరానికి ఆదర్శప్రాయుడని అన్నారు.



సదాశివపేట(సంగారెడ్డి): సదాశివపేట పట్టణంలో..



జహీరాబాద్ టౌన్ : జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



హత్నూర: నివాళులర్పిస్తున్న నాయకులు



కల్హేర్: మార్డిలో..

సంక్షిప్త వార్తలు

◆ 'కుస్తీ'మే సవాల్!



జహీరాబాద్ టౌన్: మండలంలోని మల్‌చెల్మ గ్రామంలో ఉర్సు ఉత్సవాల సందర్భంగా శనివారం కుస్తీపోటీలు నిర్వహించారు. గ్రామంలోని ఫీర్ మన్నన్ హన్నన్ దర్గా ఉత్సవాలు మూడు రోజుల నుంచి కొనసాగుతున్నాయి. చివరి రోజు కుస్తీపోటీలు నిర్వహించగా జిల్లాతో పాటు కర్ణాటక నుంచి వచ్చిన మల్లయోధులు పోటీలో తలపడ్డారు. చివరిపోటీలో జహీరాబాద్‌కు చెందిన మహ్మద్, కర్ణాటకకు చెందిన బాలాజీలు తలపడగా మహ్మద్ గెలుపొందాడు. నిర్వాహకులు నగదు బహుమతిని అందజేశారు.

◆ ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన

కల్హేర్(నారాయణఖేడ్): మండలంలోని మార్డిలో ఎల్లమ్మ మందిరంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు శనివారం నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో లంక నుంచి విగ్రహాలు తెచ్చే కార్యక్రమం చేపట్టారు. బోనాల ప్రదర్శన, ఇతర కార్యక్రమాలు జరిపారు.

◆ క్యారం పోటీల్లో బంగారు పతకం

జహీరాబాద్ టౌన్: అంతర్రాష్ట్ర క్యారం బోర్డు క్రీడా పోటీల్లో జహీరాబాద్ పట్టణానికి చెందిన ఎలుగొండ భార్గవి బంగారం పతకం సాధించింది. పట్టణానికి చెందిన ఎలుగొండ వెంకటేశం కుమార్తె భార్గవి తమిళనాడులోని తిరుచిలో ఐఐటీలో చదువుతుంది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో గ్వాలియర్‌లో జరుగుతున్న అంతరాష్ట్రీయ క్యారం బోర్డు పోటీల్లో ఆమె బంగారం పతకం సాధించింది. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం జహీరాబాద్ అధ్యక్షుడు గడ్డం జనార్దన్ అభినందించారు.

